నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## తండాల దశ మారింది..

ప్రతి తండాకూ బీటీ రోడ్లు వేశాం.. 'మిషన్ భగీరథ'తో తాగునీటి సమస్యను తీర్చాం

రైతుబంధు, ఆసరా పింఛన్లను పెంచుతున్నాం.. తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తాం

మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండి..

ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

వలస కూలీల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మహేందర్‌రెడ్డి

6వ పేజీలో..

- బెదిరింపులు, డబ్బులతో సర్పంచుల కొనుగోలుకు కుట్రలు
- ప్రజల ముందు బయటపెట్టిన గిరిజన సర్పంచ్‌లు
- కొడంగల్ రూపురేఖలు మార్చిన నరేందర్‌రెడ్డివైపు నిల్చున్న సర్పంచ్‌లు
- ఓట్లు అడిగేందుకు మొహంలేక డబ్బులతో ప్రలోభపెట్టేందుకు యత్నాలు
- తండాలను అభివృద్ధిలోకి తీసుకొచ్చిన బీఆర్‌ఎస్‌కే జై కొడుతున్న జనం
- రూ.1500 కోట్లకుపైగా నిధులతో కొడంగల్ అభివృద్ధి

సెంటర్ స్ప్రెడ్‌లో..



# ఆయనకు.. ఓటమి భయం..



### కొడంగల్‌లో ఓడిపోవడం ఖాయమని తెలిసే రేవంత్‌రెడ్డి అడ్డదారులు

కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి ఓటమి ఖాయమని తెలిసే కుట్రలకు పాల్పడుతున్నాడు. ఓడిపోతే పరువు పోతుందన్న భయంతోనే బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌లు, నాయకులకు డబ్బుల ఎర వేస్తూ ప్రలోభపెడుతున్నాడు. అనుకూలంగా స్పందించని వారిని బెదిరిస్తున్నాడు. నియోజకవర్గ ప్రజలంతా పట్నం నరేందర్‌రెడ్డి వెంటే ఉన్నారన్న అసూయతో రేవంత్‌రెడ్డి అడ్డదారులు తొక్కుతున్నాడు. ఇటీవల డబ్బులతో పలువురు సర్పంచ్‌లను కొనుగోలు చేయాలని చూడగా, గులాబీ దళం బలంగా ఉండడంతో తోకముడుచుకున్నాడు. రేవంత్ రెడ్డి అండ్ కో చేసిన కుట్రలను కొడంగల్ ప్రజల ముందు బయటపెట్టిన గట్టెగానితండా, లోతుకుంటతండా, టేకులగడ్డతండా సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి వైపే నిల్చుని రేవంత్ కుట్రలను తిప్పికొట్టారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.1500 కోట్లకుపైగా నిధులతో కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది. ప్రతి తండా రూపురేఖలు మారగా, ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావడంతో తండాలవాసులు బీఆర్‌ఎస్‌కే జై కొడుతున్నారు. పట్నం నరేందర్‌రెడ్డి మళ్లీ గెలువడం ఖాయమని జనం చర్చించుకుంటున్నారు.

– వికారాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)

## రేవంత్‌రెడ్డివి కాదు.. 'రేటెంత'రెడ్డివి

నువ్వెంత..?
నీ బతుకెంత..?
దమ్ముంటే కొడంగల్‌లో గెలువు
కాంగ్రెస్ పీనుగు..
6 గ్యారంటీలతో లేస్తదా ?
ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బీఆర్‌ఎస్ గెలుపును ఆపలేరు
భారీ మెజార్టీతో తాండూరులో బీఆర్‌ఎస్‌దే గెలుపు
విలేకరులతో తాండూరు ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి

సెంటర్ స్ప్రెడ్‌లో..

నాడు ఓటుకు నోటు.. నేడు సీటుకు నోటు

కబ్జాల విచారణకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా..?

*పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'రేటెంత' రెడ్డిగా మారాడు. నాడు ఓటుకు నోటు.. నేడు సీటుకు నోటు తీసుకుంటుండు.. అని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం తాండూరులో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జాల విచారణకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా ?.. నువ్వెంత..? నీ బతుకెంత..? నువ్వొక బ్రోకర్, చీటర్, దమ్ముంటే కొడంగల్‌లో గెలువు చూద్దాం.. అంటూ సవాల్ చేశారు. కాంగ్రెస్ పీనుగు... 6 గ్యారంటీలతో లేస్తదా అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బీఆర్‌ఎస్ గెలుపును ఆపలేరని, తాండూరులో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానన్నారు.*

*- తాండూరు, అక్టోబర్ 29*





శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# జన నీరాజనం

- గులాబీ దళం ఏ ఊరికెళ్లినా హారతులతో అపూర్వ స్వాగతం
- పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థుల కుటుంబ సభ్యుల ప్రచారం
- గడపగడపకూ వెళ్లి కారుగుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థన
- ప్రచారంతోపాటు సమావేశాలు, ఆశీర్వాదసభలతో ఎమ్మెల్యేలు బిజీబిజీ

లోపలి పేజీల్లో..

ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. ఆదివారం అన్ని నియోజకవర్గాల్లోనూ గులాబీ శ్రేణులతోపాటు అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఊరూరా.. ఇంటింటికీ వెళ్లి జనంతో మమేకమై ఓట్లను అభ్యర్థించారు. గులాబీ దళం ఏ ఊరుకెళ్లినా జనం నీరాజనం పట్టారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులు ప్రచారాలతోపాటు సమావేశాలు, ఆశీర్వాదసభలు, ధూంధాం కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీగా గడిపారు.

– న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బూర్గుపల్లిలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు హారతి పడుతున్న మహిళలు